
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
5
బుధవారం 10 ఏప్రిల్ 2024



ఉగాది సంబరాల్లో జగ్గారెడ్డి సందడి



సంగారెడ్డి రాంమందిర్‌లో భక్తులతో కలిసి భజన చేస్తున్న జగ్గారెడ్డి





కూతురు జయారెడ్డి, కుమారుడు భరత్ సాయిరెడ్డితో కలిసి లడ్డూలు అందజేస్తున్న జగ్గారెడ్డి

సంగారెడ్డి, ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఏప్రిల్ 9: సంగారెడ్డిలో జరిగిన ఉగాది వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి సందడి చేశారు. మంగళవారం రాత్రి స్థానిక రాంమందిర్‌లో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ఆయన భజనలు చేశారు. భక్తుల కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన ప్యాలాల లడ్డూలను జగ్గారెడ్డి తన కూతురు జయారెడ్డి, కుమారుడు భరత్‌సాయిరెడ్డితో కలిసి అందజేశారు.

వేటు పడింది..

- ఈజీఎస్, సెర్ప్ ఉద్యోగుల సస్పెన్షన్
- 106 మందికి ఏకకాలంలో ఉత్తర్వులు
- బీఆర్ఎస్ ప్రత్యేక మీటింగ్‌లో పాల్గొన్నందుకు..
- డీఆర్డీఏ విభాగంపై పెనుభారం
- ఉపాధి పనులు, ధాన్యం కొనుగోళ్లపై ప్రభావం
- వీరి స్థానంలో ఇన్‌చార్జిల నియామకం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, ఏప్రిల్ 9: జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ (డీఆర్‌డీఏ) ఉద్యోగులపై కలెక్టర్ మనుచౌదరి సస్పెన్షన్లతో కొరడా ఝులిపించారు. మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి నిర్వహించిన సమావేశానికి హాజరైనందుకు ఏకకాలంలో 106 మంది ఉద్యోగులపై వేటు వేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే ఫిర్యాదుతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సెర్ప్‌కు సంబంధించి 38 మంది, ఈజీఎస్ విభాగంలో 68 మందికి ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు అందాయి.

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాకముందే ఎన్నికల నిబంధనలు కఠినంగా అమలవుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా 106 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయడం ఇదే మొదటిసారి. తమ హద్దులు దాటి బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో పాల్గొనడమే వారికి శాపంగా మారింది. వీరంతా కూడా సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గానికి చెందినవారే.

సీసీ ఫుటేజీతో గుర్తింపు..

ఆదివారం రాత్రి సిద్దిపేట శివారులోని రంగధాంపల్లి రెడ్డి సంక్షేమ భవనంలో మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారని, ఇందులో సెర్ప్, ఈజీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం రెడ్డి సంక్షేమ భవన్‌లోకి వెళ్లి చూడగా బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి ఉన్నారు. వెంటనే ఆయనపై ఫిర్యాదు చేయగా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇక సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులపైనా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి. దీంతో సదరు ఫంక్షన్ హాల్‌లో ఉన్న సీసీ ఫుటేజీలు పరిశీలించి ఎవరెవరు హాజరయ్యారో వారిని గుర్తించారు. డీఆర్‌డీఏ అధికారులు ఈ జాబితాను కలెక్టర్‌కు చేరవేయగా ఎన్నికల నిబంధనల అనుసారం ఆయన సస్పెన్షన్ ఉత్తర్వులిచ్చారు. 106 మందితో కూడిన జాబితాను జతచేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారింది.

డీఆర్డీఏకు పెనుభారం..

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోనే ఉపాధి హామీ, ధాన్యం కొనుగోళ్లు, మహిళా సమైక్య సంఘాలు, రుణాల పంపిణీ, పెన్షన్లు, ఇతరత్రా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వేసవి కావడంతో ఉపాధి హామీ పనులు జోరందుకున్నాయి. ఈ క్రమంలోనే 68 మంది ఈజీఎస్ ఉద్యోగులను సస్పెండ్ చేయడంతో ఆ పనులపై తీవ్ర ప్రభావం పడనున్నది. కీలకమైన ఏపీవోలు, ఈసీలు, టీఏలు, సీవోలను సస్పెన్షన్ చేయడం వల్ల ఆ విభాగానికి పెనుభారం తప్పకపోవచ్చు. అదే విధంగా జిల్లాలో 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. మహిళా సంఘాల ద్వారానే వీటిని నిర్వహిస్తున్నారు. సెర్ప్ పర్యవేక్షణ సైతం ఉండకతప్పదు. బ్యాంకు రుణాలు, పింఛన్లు, సమైక్య సంఘాల నిర్వహణలోనూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న 38 మంది సెర్ప్ ఉద్యోగులు ఉండడం ఆ శాఖలో ఆందోళనను కలిగిస్తున్నది. ఏపీఎంలు, సీసీలు, వివోఏలు సైతం సస్పెన్షన్ జాబితాలో ఉన్నారు.



ఎన్నికలయ్యేదాకా ఎదురుచూపులే..

ప్రస్తుతం సస్పెన్షన్‌కు గురైన 106 మంది ఈజీఎస్, సెర్ప్ ఉద్యోగులు స్కేల్ ఆధారిత వేతనజీవులే. ఏళ్ల తరబడిగా విధులు నిర్వహిస్తున్న వీరికి గత ప్రభుత్వంలో స్కేల్ వేతనాన్ని కల్పించారు. అయితే తమను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పరిగణించాలనే డిమాండ్‌ను వినిపిస్తున్నారు. ఇదిలాఉంటే ఒకేసారి పెద్ద సంఖ్యలో ఈ ఉద్యోగులను సస్పెండ్ చేయడంతో వారంతా కూడా కుమిలిపోతున్నారు. సస్పెన్షన్ల దాకా దారితీయడంతో ఆందోళన చెందుతున్నారు. తెలియక చేసిన తప్పుగా భావించాలని తమ ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఈసీ నిబంధనల వల్ల తమ ఉద్యోగాలకు ప్రమాదం పొంచి ఉందా? అనే అనుమానాలు సైతం వారిని వెంటాడుతున్నాయి. అయితే ఎన్నికలు పూర్తికాగానే మళ్లీ సస్పెన్షన్ ఎత్తివేస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఏదేమైనప్పటికీ ఏకకాలంలో 106 మంది సస్పెన్షన్ల కారణంగా డీఆర్‌డీఏ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా సత్వర చర్యలు చేపట్టారు. సస్పెండైన వారి స్థానాల్లో ఇన్‌చార్జులను నియమించారు.

ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

- వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలి
- ఉగాది వేడుకల్లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. మంగళవారం ఆయన హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయం అలాగే పట్టణంలోని శివాలయం వద్ద జరిగిన ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. అనంతరం ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ సంవత్సరం అందరం శ్రమించి వ్యక్తిగతంగా, సమాజపరంగా అభివృద్ధి చెందాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలు ఆనందంగా గడపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అక్కు శ్రీనివాస్ బంగారు పూతతో అగ్గిపెట్టెలో పట్టె పట్టువస్త్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కప్పి తన అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, జడ్పీటీసీ గీకురు రవీందర్, కర్ర కంటి మంజుల, కౌన్సిలర్లు నళినిదేవి, రాజు, భాగ్యరెడ్డి, సరోజన, రమాదేవి, వాల సుప్రజ, శంకర్‌రెడ్డి, స్వర్ణకారుల అసోసియేషన్ అధ్యక్షులు పందిల్ల శంకర్, పలువురు పాల్గొన్నారు.



హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మంత్రి ప్రభాకర్

ఎన్ఎస్‌యూఐ పాత్ర కీలకంగా ఉండాలి

భావిభారత రాజకీయాల్లో ఎన్ఎస్‌యూఐ పాత్ర కీలకంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆయన హుస్నాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ విద్యార్థులతో కలిసి కేక్‌ను కట్ చేసి జెండాను ఎగురవేశారు. రాజకీయంగా ఎదగడానికి తనకు ఎన్ఎస్‌యూఐ తోడ్పడిందని వెల్లడించారు. కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు సనత్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, విశ్వతేజ, రాకేష్, మనోజ్ తదితరులున్నారు.

ప్రియాంకగాంధీ ఆదేశానుసారం..

హుస్నాబాద్‌రూరల్ : అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుస్నాబాద్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హాజరైన ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ తిరుగు ప్రయాణంలో కిషన్‌నగర్‌లోని జాగిరి రాజయ్య-రమాదేవి ఇంటికివెళ్లి ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. తమకు భూ సమస్య ఉందని దానిని పరిష్కరించాలని ఆ దంపతులు ప్రియాంకా గాంధీకి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సమస్యను పరిష్కరిస్తామని ఆనాడు ఆమె హామీ ఇచ్చారు. ప్రియాంకగాంధీ ఇచ్చిన హామీ మేరకు ఉగాది పర్వదినాన మంత్రి పొన్నం ప్రభాకర్ కిషన్‌నగర్‌లోని రాజయ్య-రమాదేవి ఇంటికి వెళ్లారు. వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి రాజయ్య కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



హుస్నాబాద్‌లోని శివాలయం వద్ద ఉగాది వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

కొమురవెల్లి మల్లన్నకు ఆదాయం-2, వ్యయం-14

- 'క్రోధి' లో మల్లన్న ఆలయం మరింత అభివృద్ధి
- వీరశైవాగమ పండితుడు ఆనందయ్య

చేర్యాల, ఏప్రిల్ 9 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయం క్రోధి నామ సంవత్సరంలో మరింత అభివృద్ధి చెందుతుందని వీరశైవాగమ పండితుడు ఆనందయ్య జోస్యం చెప్పారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కొమురవెల్లి మల్లన్న ఆలయ ముఖమండపంలో పంచాగ శ్రవణ కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మల్లన్నకు ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం రాశుల వారీగా ఫలితాలు వివరించారు. కొమురవెల్లి మల్లన్నది సింహరాశి అని, మల్లన్నకు ఆదాయం- 2, వ్యయం-14ఉన్నందున ఆలయం అభివృద్ధి పనులు కొనసాగి మౌళికవసతుల కల్పనతో మరింత ఉన్నతబాటలో పయనిస్తుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పంటలు బాగా పండుతాయన్నారు. కార్యక్రమంలో పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు లింగంపల్లి శ్రీనివా స్, ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్ నీల శేఖర్, స్థానాచార్యుడు పడిగన్నగారి మల్లయ్య, ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, అర్చకసంఘం అధ్యక్షుడు పడిగన్నగారి ఆంజనేయులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



మల్లన్నకు పూజలు నిర్వహిస్తున్న ఆలయాధికారులు

నేనున్నా.. రైతులకు ఇబ్బంది రానివ్వను

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



రైతులతో మాట్లాడుతున్న మంత్రి

మర్కుక్, ఏప్రిల్ 9: గజ్వేల్ నియోజకవర్గంలో గతంలో కొండ పోచమ్మ రిజర్వాయర్, సొరంగం, కాలువల పేరిట వేల ఎకరాల భూమిని ప్రభుత్వం తమ నుంచి లాక్కున్నదని, ఇప్పుడు ఎన్‌హెచ్ 161 ఏఏ పేరిట భూములను మళ్లీ లాక్కుంటున్నారని రైతులు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో రింగ్‌రోడ్డు బాధితులు సుమారు 500 మంది రైతులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారందరికీ ముందుగా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామాల వారికి పునరావాసం కింద ఇచ్చిన ప్లాట్లు కూడా రీజినల్ రింగ్‌రోడ్డులో పోతున్నాయని నర్సారెడ్డి తెలిపారు. బాధితులకు అన్యాయం జరగనివ్వనని, ఎలక్షన్ కోడ్ ముగిశాక తానే స్వయంగా వచ్చి అలైన్‌మెంట్‌లో మార్పు చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఇటిక్యాల మాజీ ఎంపీటీసీ, అడ్వకేట్ భాస్కర్, రాంరెడ్డి, శివారెడ్డి, ఎంబరి వెంకట్‌యాదవ్, వెంకటేశ్, ప్రభాకర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, చాట్లపల్లి నర్సింలు, బాల్‌నర్సయ్య, లక్ష్మయ్య ఉన్నారు.



కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో ఉగాది సంబురాలు

జగదేవ్‌పూర్/మర్కుక్, ఏప్రిల్ 9: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కేసీఆర్‌ను రెండు నియోజకవర్గాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. మీ ఆశీర్వచనాలు ఎల్లప్పుడూ తనకు ఉండాలని ఆకాంక్షించారు. అందరికీ అందుబాటులో ఉంటానని ఎవరు నరాజ్ కావద్దని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు "జై కేసీఆర్, జై హరీశ్.." అంటూ నినాదాలు చేశారు.



పటాన్‌చెరులో గప్‌చుప్!

- మెదక్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఆరు సెగ్మెంట్లలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం
- పారిశ్రామికవాడలో ఇంకా మొదలుకాని సందడి
- ఎమ్మెల్యే తీరుపై సొంత పార్టీలోనే చర్చ
- పార్టీ ఆందోళనలకు సైతం దూరం
- అందరి దృష్టి నియోజకవర్గంపైనే

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, ఏప్రిల్ 9 : మెదక్ లోక్‌సభ నియోజకవర్గమంతా ఎన్నికల సందడి నెలకొంటే.. ఒక్క అసెంబ్లీ సెగ్మెంట్‌లో మాత్రం నిశ్శబ్దం ఆవరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.మహిపాల్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సెగ్మెంట్‌లో పార్టీ ప్రజాప్రతినిధుల తీరు అధినాయకత్వాన్ని అయోమయానికి గురిచేస్తున్నది. పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలు ఇక్కడ జరగడం లేదు. మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి తరఫున ప్రచారం జోరుగా సాగుతుండగా.. ఇక్కడ మాత్రం ఆ జోరు కనిపించకపోవడం బీఆర్ఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

కారు దిగుతారా..?


పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న గూడెం మహిపాల్‌రెడ్డి కారులో ఉంటారా? దిగిపోతారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కొన్నిరోజులకే జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునితారెడ్డి, మాణిక్‌రావుతో పాటు మహిపాల్‌రెడ్డి కూడా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఇది రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు రేపింది. వెంటనే బీఆర్ఎస్ నాయకత్వం అప్రమత్తమయింది. దీంతో, కాంగ్రెస్‌లో చేరేదిలేదని ముగ్గురు ఎమ్మెల్యేలు అప్పట్లోనే ప్రకటించినా.. మహిపాల్‌రెడ్డి మాత్రం ఇప్పటివరకు ఆ వార్తలను ఖండించలేదు. అయినా వారు తీసుకునే రాజకీయ నిర్ణయంపై ఆ పార్టీ వర్గాల్లో చర్చజరుగుతూనే ఉన్నది.

టార్గెట్ చేసిన కాంగ్రెస్

ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్నిరంగాల్లో కీలకమైన పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని అధికార పార్టీ టార్గెట్ చేసినట్టు కనిపిస్తున్నది. ఎమ్మెల్యే వ్యవహారాలపై ప్రభుత్వ పెద్దలు ప్రత్యేకంగా దృష్టికేంద్రీకరించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన వైద్య ఆరోగ్యశాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే పలుమార్లు సంగారెడ్డిలో సమీక్ష నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మైనింగ్ వ్యవహారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి పదేపదే అధికారులను ఆదేశించారు. దీంతో, జిల్లా కలెక్టర్ వివిధశాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించారు. చివరకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సోదరుడు మధుసూదన్‌రెడ్డికి అక్రమ మైనింగ్‌లో భాగస్వామ్యం ఉన్నదంటూ గత నెలలో అరెస్ట్ చేశారు. సుమారు 20 రోజులు మధుసూదన్ రెడ్డి రిమాండ్‌లో ఉన్నారు. దీంతో, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిలో ఆందోళన మొదలైనట్టు బీఆర్ఎస్ వర్గీయులు తెలిపారు. ఇటీవలే తమ్ముడు బెయిల్‌పై విడుదలకావడంతో ఎమ్మెల్యే ఊపిరి పీల్చుకున్నారు. తమ్ముడి అరెస్ట్ అనంతరం మహిపాల్‌రెడ్డికి ప్రభుత్వ పెద్దలతో సయోధ్య కుదిరినట్లు బీఆర్ఎస్ వర్గాలు అనుమానిస్తున్నాయి.

ప్రచారానికి దూరం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలని పార్టీ పిలుపునిచ్చింది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో జరిగిన ఆందోళనల్లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు. కానీ, పటాన్‌చెరులో జరిగిన ఆందోళనలో మాత్రం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొనలేదు. రైతులను కాంగ్రెస్ సర్కారు ఇబ్బందులకు గురిచేస్తుందంటూ బీఆర్ఎస్ ఇటీవల అన్ని నియోజకవర్గాల్లో రైతు దీక్షలను నిర్వహించాలని కోరింది. జిల్లా అన్ని నియోజకవర్గాల్లో రైతుదీక్షలు జరిగినప్పటికీ పటాన్‌చెరులో మాత్రం నిర్వహించలేదు. ఇక ఈ పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా వెంకట్రామారెడ్డిని ఆ పార్టీ అధినేత కేసీఆర్ గత నెల 22న ప్రకటించారు. అప్పటి నుంచి ఈ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో బీఆర్ఎస్ నియోకవర్గస్థాయిలో, మండల స్థాయిలో సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నది. అనేక సమావేశాల్లో మాజీ మంత్రి టి.హరీశ్‌రావు పాల్గొని ఎన్నికల్లో గెలుపు కోసం దిశానిర్దేశం చేస్తున్నారు. కానీ, పటాన్‌చెరు నియోజకవర్గంలో అభ్యర్థి ఎంపిక జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదు. ఈ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్ రాజకీయం ఎలా ఉండబోతుందోనన్న ఆసక్తి పార్టీ వర్గాల్లో నెలకొన్నది. ఇప్పటివరకు జరిగిన పరిణామాలను బట్టి పటాన్‌చెరు సెగ్మెంట్ బీఆర్ఎస్ శ్రేణులు ఆ పార్టీ అభ్యర్థి విజయం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తారో లేదోనన్న అనుమానాలను ఆ పార్టీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.



నాచగిరి క్షేత్రంలో నేత్రపర్వంగా బ్రహ్మోత్సవాలు

- శతఘటాభిషేకంతో ముగిసిన లక్ష్మీనృసింహస్వామి నవాహ్నిక ఉత్సవాలు

7లో

బండెనక బండి..

- అట్టహాసంగా గ్రామ దేవతలకు ఎడ్లబండ్ల ఊరేగింపు
- ఉగాది పర్వదినం సందర్భంగా పలు ఆలయాల్లో జాతరలు ప్రారంభం

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00	జీఎస్ఎమ్ - మలక్‌పేట 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35	నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00	సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.35,10.50,1.00,4.00,4.40,7.25,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50, 6.50,7.15,10.20,10.40	సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,12.25,12.45,3.50, 4.00,4.10,7.15,7.35,10.40,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10	సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.55,1.20,4.05,7.45,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.55,1.20,4.05,7.45,11.00
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 9.35,11.45,1.00,4.15,4.45,7.25,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,11.00,1.10,4.30,7.50,10.10,11.10	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.00,1.30,4.30,7.40,10.45
PVR గలేరియా - పంజాగుట్ట 9.35,11.20,1.00,4.15, 4.55,7.25,7.40,10.50	సుధా - శాలిబండ 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.00,11.00,12.15,3.30, 5.00,6.45,9.30,10.00,11.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.20,10.15,12.45,4.00,4.25,7.10,10.35	డీఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,11.00,1.10,4.30,7.50,10.10,11.10	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.00,7.30,8.00,9.00, 10.15,11.15,1.30,2.45 4.45,8.00,10.45,11.15
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00,1.10,4.25,4.45,7.35,10.30,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 9.30,1.15,12.45,1.05, 3.55,7.05,7.30,10.20	స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,11.00,1.15, 4.30,6.45,7.45,10.55
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.35,10.15,1.00,4.15,4.50,7.25,10.50	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,10.40,1.35,4.30, 4.40,7.45,10.40,10.50	టివోలి - సికింద్రాబాద్ 10.00,1.10,4.20,7.35,10.50
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.10,1.00,4.25,7.35,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.25,1.25,4.30,7.25,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.00,1.05,4.10,7.25,10.45
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 9.20,10.15,12.45,4.00,4.25,7.10,10.35	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.20,10.35,1.25,4.30, 7.25,7.35,10.25,10.40	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR ఎస్2 నోవా - మల్లాపూర్ 10.10,1.00,4.25,7.35,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.25,1.30,4.35,7.40,10.45	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 9.45,10.40,1.10,2.00, 4.15,7.05,7.35,11.00	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,1.25,4.30,7.20,10.25	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ఎం.పి మాల్ - కాచిగూడ 9.10,10.00,12.35,1.25, 4.00,7.25,10.10,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.35,4.40,7.45,10.50	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.00,10.00,10.45,11.00,12.15, 1.00,2.00,2.00,3.30,4.00,5.00, 5.15,6.45,7.00,8.00,8.30, 10.00,10.00,11.00,11.40
		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20,10.30,1.25,4.30, 7.20,7.35,10.35,10.40

వెంకట్రామ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	వర్తకి 70ఎంఎం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00
తాక్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	గణేష్ 70ఎంఎం - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00	శెట్టి సినిమాస్ - చౌదరిగూడ 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
	శ్రీ ప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని 70 - వరంగల్
PVR ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
దేవి - జనగాం

వెంకటరమణ - తల్లాడ
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
ఉదయ్ భాస్కర్ భద్రాచలం

కరీంనగర్
మమత - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని

మనోహర్ 70 - నారాయణపేట
రవి 70 - నాగర్‌కర్నూలు
సాయిరాం - అచ్చంపేట
మహేశ్వరి - కొత్తకోట
అలోక 70 - కల్వకుర్తి
తిరుసాయి 70 - ఐజా
వెంకటేశ్వర - ఆమనగల్
రాఘవేంద్ర - మక్తల్

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
మహాలక్ష్మి - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జన్నారం

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.50,8.35	జీఎస్ఎమ్ - మలక్‌పేట 10.10,1.15,7.45,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.20,7.20,10.25	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,4.30,7.40	సినిమాస్ - బాలానగర్ 1.30,7.50
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25,4.05,10.35	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,4.45,10.40	సినిమాస్ - చందానగర్ 1.30,7.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.20,7.55,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55,7.55	సినీటౌన్ - మియాపూర్ 10.10,7.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,7.45	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.55,7.55	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,7.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50,7.35,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,1.40,7.50	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45
PVR గలేరియా - పంజాగుట్ట 10.20,7.45,10.50	సుధా - శాలిబండ 2.10,11.05	మూవీటైమ్ - అమీర్‌పేట 1.30,7.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.25,4.05,10.35	డీఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.30,1.40,7.50	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 2.30,10.55
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.15,5.10,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.40,1.15,10.25	స్కైమాల్ - సనత్‌నగర్ 10.00 pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.50,4.50,10.40	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.25,7.20,10.25	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.00,7.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,4.20,10.45	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.30
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.25,4.05,10.35	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.25,10.35	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,9.30
PVR ఎస్2 నోవా - మల్లాపూర్ 1.00,7.40	ఏషియన్ రాధిక - కాప్రా 4.20,10.20	షా షహెన్‌షా - చింతల్ 11.15,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.25,4.40,7.25	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.35,4.45,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.30,4.40,10.20	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.30,4.20,10.45

శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సూపర్ 70ఎంఎం - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
తాక్బూరి 70 ఎ/సి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00	SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	

జెమిని కాంప్లెక్స్ - వరంగల్	గీతా - నిజామాబాద్	VLS శ్రీరామ - జగిత్యాల	దిల్‌ప్రోజ్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
PVR ఎస్2 - వరంగల్	PVR వేణు - నిజామాబాద్	PVR సినిమాస్ - ఆర్మూర్	తిరుమల - సూర్యాపేట
KPS ఆదిత్య - ఖమ్మం	SVC విజయ్ - నిజామాబాద్	ప్రియా డీలక్స్ - కామారెడ్డి	విష్ణురాం సినిమాస్ - కోదాడ
తిరుమల - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్	సాయిబాబా - షాద్‌నగర్	SVC జెమిని - మంచిర్యాల
SVC ప్రతిమ - కరీంనగర్	శ్రీదేవి - హన్మకొండ	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	శాంతమహల్ - తాండూరు
శ్రీనివాస - కరీంనగర్	ఊర్వశి - గోదావరిఖని	శ్రీనివాస - మిర్యాలగూడ	మీరజ్ సినిమాస్ - రాయచూర్

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
PVR ఎస్2 నోవా - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జీఎస్ఎమ్ - మలక్‌పేట	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డీఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్

GLOBAL CINEMAS RELEASE

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.15,2.15,6.15,9.15	ఇంద్ర పద్మావతి 70 - కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,3.50,8.40	ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.50,7.45,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.25,7.20,10.20	జీఎస్ఎమ్ - మలక్‌పేట 11.20,8.00,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,7.30,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,7.50,10.50	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35,7.55,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.30,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30,2.30,8.05,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,5.00,10.40	సినిమాస్ - బాలానగర్ 11.00,7.50,10.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.35,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,8.20,11.20	సినిమాస్ - చందానగర్ 11.00,7.50,10.40
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.25,8.00,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.10,8.20,11.10	సినీటౌన్ - మియాపూర్ 2.35,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.45,8.00,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 11.20,8.20,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.35,11.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 2.10,7.50,10.50	సుధా - శాలిబండ 2.10,8.20,11.10	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.05,7.50,10.50	డీఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.20,7.45,10.35	మూవీటైమ్ - అమీర్‌పేట 7.15 pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.15,8.00,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.30,4.25,7.30,10.20	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 1.45,7.45
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,4.40,10.30	సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00,4.35,7.30,10.40	స్కైమాల్ - సనత్‌నగర్ 7.45 pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 2.25,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00,4.35,7.40,10.30	టివోలి - సికింద్రాబాద్ 12.00,8.00
PVR ఎస్2 నోవా - మల్లాపూర్ 10.50,4.40,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.05,4.35,7.25,10.30	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.30,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.35,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30,10.30
		మూవీమ్యాక్స్ - మౌలాలి 1.15,7.45
		జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.40,7.35,10.35

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
SVC జెమిని 70ఎంఎం - మంచిర్యాల

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జీఎస్ఎమ్ - మలక్‌పేట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	డీఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	PVR ఎస్2 నోవా - మల్లాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	

PVR ఎస్2 - వరంగల్	PVR సినిమాస్ - ఆర్మూర్	శ్రీనివాస 70 - కర్నల్	శివం 70 - సోరపాక	తిరుమల 70 - గజ్వేల్
శ్రీదేవి - హన్మకొండ	తిరుమల - మహబూబ్‌నగర్	వెంకటేశ్వర 70 - తూప్రాన్	లక్ష్మి - ముబారక్‌పూర్	హరిహర 70 - జమ్మికుంట
శ్రీనివాస - కరీంనగర్	శ్రీనివాస 70 - నర్సాపూర్	రుచిత 70 - కారపల్లి	శ్రీనివాస 70 - ఆమనగల్	కృష్ణ టాకీస్ - నందిపేట
గీతా - నిజామాబాద్	రంగ 70 ఎ/సి - వనపర్తి	వెంకటరామా 70 - తల్లాడ	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటేశ్వర 70 - కోదాడ
PVR వేణుమాల్ - నిజామాబాద్	భువనేశ్వరి 70 - ఐజా	లక్ష్మి 70 - దోర్నకల్	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	శ్రీనివాస్ - చొప్పదండి
				చంద్ర టాకీస్ - ధర్మపురి

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30	జీఎస్ఎమ్ - మలక్‌పేట 10.00,11.05,1.00,2.05, 4.00,7.00,8.00,10.00	సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50	సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,11.10	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.40,1.55,4.50,7.40,11.15	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,1.15,4.25,7.40,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.55,4.50,7.45,10.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,2.15,4.30,8.15,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.15,1.15,2.45,4.25,7.40,10.40	సుధా - శాలిబండ 11.05,1.30,1.55,4.45,7.35,10.25,11.00	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,11.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,1.00,4.10,7.25,10.25	డీఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.35,5.05,8.00,10.10	స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,7.45,10.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.25,4.35,7.50,10.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.00,1.30,4.30,7.15,10.25	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.15,1.15,4.25,7.40,10.40	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.30,4.45,7.30,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.15,2.00,4.45,7.30,10.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.00,1.35,4.35,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,1.30,4.40,7.25,10.15	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.00,1.00,4.10,7.25,10.25	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.30,4.30,7.45,10.35	షా షహెన్‌షా - చింతల్ 11.30,2.45,6.30,9.45
PVR ఎస్2 నోవా - మల్లాపూర్ 10.00,1.35,4.35,7.50,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.45,4.35,7.30,10.30	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.35,4.35,7.45,10.25	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.40,7.40,10.40	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,1.00,4.00,5.45, 7.00,8.30,10.00,11.15
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.00,4.50,7.50,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,1.30,4.15,7.30,10.40	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.25,1.30,4.25,7.35,10.30
	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.45,1.45,4.45,7.45,10.45	

తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00	ముక్త 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
వెంకట్రామ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	స్వప్న 70 - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
తాక్బూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
రంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	శుక్రవారం నుండి
శ్రీ కృష్ణ 70 - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
	వైజయంతి 70ఎంఎం - నాచారం
	గణేష్ 70ఎంఎం - శంషాబాద్
	ముకుంద్ ఎ/సి - మేడ్చల్

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
జీఎస్ఎమ్ - మలక్‌పేట	సినీ ప్లానెట్ - కొంపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

PVR ఎస్2 - వరంగల్	గీతా - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	భవాని 70 - కొత్తకోట
శ్రీదేవి - హన్మకొండ	PVR వేణుమాల్ - నిజామాబాద్	శ్రీనివాస 70 - నర్సాపూర్	భువనేశ్వరి 70 - ఐజా
శ్రీనివాస - కరీంనగర్	PVR సినిమాస్ - ఆర్మూర్	నేషనల్ 70 - కల్వకుర్తి	మరియు మీ అభిమాన థియేటర్లలో

SHIVA SAI FILMS 9030161717

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am	తాక్బూరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
PVR ఎస్2 నోవా - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జీపీఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
జీఎస్ఎమ్ - మలక్‌పేట	ఎస్ఎల్ఎస్ - గచ్చిబౌలి 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్ 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.15pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ 8.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి
డీఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

PVR ఎస్2 - వరంగల్	SVC గోల్డ్ - మంచిర్యాల	నటరాజ్ - నిజామాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల
శ్రీదేవి - హన్మకొండ	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	PVR జెబిఆర్‌మాల్ - ఆర్మూర్	శాంతమహల్ - తాండూర్

GLOBAL CINEMAS RELEASE

కారు ఢీకొని ఒకరి మృతి


నాగభూషణం మృతదేహం

చేగుంట, ఏప్రిల్ 9: కారు ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన చేగుంట మండలం వడియారం గ్రామ శివారులోని బైపాస్ వద్ద మంగళవార జరిగింది. ఎస్‌ఐ బాలరాజ్, కుటుంబీకుల వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన శివలింగంగారి నాగభూషణం(43) ఆరునెలలుగా జాతీయ రహదారి వారు రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన మూత్రశాలల వద్ద స్కావెంజర్‌గా పనిచేస్తున్నాడు. పని ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో రామాయంపేట నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొన్నది. ఈ ఘటనలో నాగభూషణం అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య మంజుల, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు.

బైక్‌లు ఢీ.. యువకుడి దుర్మరణం

పాపన్నపేట, ఏప్రిల్ 9 : ఇద్దరు యువకుల బైక్‌లు ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలో చోటుచేసుకున్నది. పాపన్నపేట పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. నార్సింగి గ్రామానికి చెందిన ఎరుకల మహేష్(21) ఉగాది పండుగ సందర్భంగా మామిడి కొమ్మలు తీసుకురావడానికి వెళ్తుండగా ముందున్న మరో బైకును ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయాలైన మహేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో బైక్‌పైన ఉన్న మల్లంపేటకు చెందిన నీరుడి రాము గాయాల పాలయ్యాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

తూప్రాన్, ఏప్రిల్ 9: తూప్రాన్ మండలం యావాపూర్ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ గాంధీ ఆస్పత్రిలో మంగళవారం మృతిచెందాడు. తూప్రాన్-2 ఎస్‌ఐ యాదగిరి వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామానికి చెందిన గోల్కొండ నర్సింహారెడ్డి(48) తూప్రాన్ మండలం యావాపూర్ గ్రామానికి చెందిన సురేందర్‌రెడ్డి వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 4న స్వగ్రామమైన అంతంపల్లికి బైక్‌పై వెళ్తుండగా.. యావాపూర్ చౌరస్తా వద్ద ఆగి ఉన్న మరో బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన నర్సింహారెడ్డిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం ఉదయం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ యాదగిరి తెలిపారు.

చేపల వేటకు వెళ్లిన ఇద్దరు యువకులు మృతి

దౌల్తాబాద్, ఏప్రిల్ 9 : చేపల వేటకు వెళ్లి ఇద్దరు యువకులు నీటికుంటలో పడి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్నది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా మాధవరం గ్రామానికి చెందిన సోమయ్య(35), తిరుపతి రావు(30) సిద్దిపేట జిల్లా మల్లన్నసాగర్ ప్రాజెక్టులోని సూరంపల్లి కెనాల్‌లో పని చేస్తున్నారు. మంగళవారం వారు మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో రోడ్డుపక్కనే ఉన్న నీటి కుంటలో చేపల వేటకు వెళ్లారు. ప్రమాదశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందారు.

మూడు కిలోల ఎండు గంజాయి స్వాధీనం

- రెండు గ్రామాల్లో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు
- ఏడుగురు అరెస్టు.. ఇద్దరు పరారీ


నిందితులను చూపిస్తున్న అధికారులు

హత్నూర, ఏప్రిల్ 9: మూడు గ్రామాల్లో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్సు అధికారులు దాడులు నిర్వహించి, మూడు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఈఎస్ నవీన్ చంద్ర, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మానెమ్మల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట, హత్నూర మండలం చింతల్‌చెర్వు, కొత్తగూడెం గ్రామాల్లో పలు ఇళ్లపై దాడులు చేయగా.. మూడు కేజీల ఎండు గంజాయి పట్టుబడింది. దీంతో పాటు రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ప్రతిమజానీ, చింతల్‌చెర్వు, కొత్తగూడెం గ్రామాలకు చెందిన భానుసాగర్, చందు, సాయి, శివ, ఉదయ్, కళ్లెం శ్రీకాంత్‌లను అదుపులోకి తీసుకోగా.. చాపల శ్రీకాంత్, వివేక్‌గౌడ్ పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌ఐలు హనుమంతు, అనుదీప్, దిలీప్ కుమార్‌రెడ్డి, విజయ్‌లు పాల్గొన్నారు.


నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న శతఘటాభిషేకం, స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

నాచగిరి క్షేత్రంలో నేత్రపర్వంగా బ్రహ్మోత్సవాలు

- శతఘటాభిషేకంతో ముగిసిన లక్ష్మీనృసింహస్వామి నవాహ్నిక ఉత్సవాలు



వర్గల్, ఏప్రిల్ 9 : సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో స్వామివారి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగాయి. మంగళవారం శతఘటాభిషేకంతో ఉత్సవాలు ముగిశాయి. ఉదయం ఆలయంలో స్వామివారి పూజల అనంతరం ఆలయ మండపంలో 108 కలశాలకు పూజలు నిర్వహించి వాటితో స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. బ్రహ్మోత్సవాల ముగింపు, ఉగాది పర్వదినం పురస్కరించుకుని స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. గజ్వేల్ కోర్టు న్యాయాధికారి ప్రియాంక లక్ష్మీనృసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో వర్గల్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్‌తో పాటు ఆలయ సిబ్బంది సుధాకర్, పాండు పాల్గొన్నారు.

బండెనక బండి..

అట్టహాసంగా గ్రామ దేవతలకు ఎడ్లబండ్ల ఊరేగింపు

- ఉగాది పర్వదినం సందర్భంగా పలు ఆలయాల్లో జాతరలు ప్రారంభం


పెద్దశంకరంపేటలో దుర్గమ్మ ఆలయం చుట్టూ బండ్లను ఊరేగిస్తున్న భక్తులు

గుమ్మటాలు, మామిడాకులు, చీరలతో అందంగా అలంకరించిన ఎడ్లబండ్లను ఆయా గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల చుట్టూ తిప్పారు. డప్పుచప్పులు, యువకుల చిందుల మధ్య ఘనంగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలోని పలు గ్రామాల్లో ఉగాది సందర్భంగా ప్రారంభమైన జాతరలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది.

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 9: ఉగాది పర్వదినంను పురస్కరించుకొని మండల కేంద్రమైన పెద్దశంకరంపేటలోని దుర్గమ్మతల్లి ఆలయం చుట్టూ మంగళవారం అంగరంగవైభవంగా బండ్ల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి దుర్గాభవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఎడ్లబండ్లను రంగురంగుల చీరలతో, వేప కొమ్మలు, మామిడాకులతో అందంగా అలంకరించి భాజాభజంత్రీలతో యువకులు నృత్యాలు చేస్తూ ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ సర్పంచు అలుగుల సత్యనారాయణ, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం గ్రామ దేవతలకు బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మిన్పూర్, నార్సింగ్, కొత్తపల్లి గ్రామాల్లో అంగరంగవైభవంగా ఎడ్లబండ్ల ఊరేగింపు కొనసాగింది.

ఊడలమర్రి నల్లపోచమ్మ జాతర

మెదక్, ఏప్రిల్ 9 : ఉగాది పర్వదినం పురష్కరించుకొని చిన్నశంకరంపేట మండలంలోని జంగరాయి గ్రామంలో మంగళవారం ఊడలమర్రి నల్లపోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు సూరారం, శాలిపేట, చందంపేట, జంగరాయి తదితర గ్రామల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కూచన్‌పల్లిలో వేంకటేశ్వర ఆలయంలో..

హవేళిఘణపూర్, ఏప్రిల్ 9 : మండల పరిధి కూచన్‌పల్లిలోని వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అభిషేకం, అర్చన, పంచాంగ శ్రవణం, పచ్చడి వితరణ సాగాయి. సాయంత్రం అందంగా అలంకరించిన బండ్లను ఆలయం చుట్టూ ఊరేగించారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి సతీసమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ దేవాగౌడ్, తదితరులున్నారు.

కొల్చారం మండలంలో గ్రామ దేవతలకు..

కొల్చారం, ఏప్రిల్ 9 : కొల్చారం మండలంలో ఉగాది పండుగను గ్రామ దేవతలకు బండ్ల ఊరేగింపును నిర్వహించారు. అందంగా అలంకరించిన బండ్లను ఆలయాల చుట్టూ తిప్పారు.

పాపన్నపేట మండలంలో..

పాపన్నపేట, ఏప్రిల్ 9: ఉగాది పర్వదినం సందర్భంగా పాపన్నపేట

ఘనంగా దుబ్బగట్టు జాతర

టేక్మాల్, ఏప్రిల్9 : మండల పరిధిలోని దనుర గ్రామంలో దుబ్బగట్టు జాతరలో భాగంగా ఉగాది రోజు గమ్మటాల ఊరేగింపు నిర్వహించారు. పల్వంంచ, బర్దిపూర్, మల్కాపూర్, కుసంగి, దాదాయిపల్లి, గ్రామాల నుంచి ఊరేగింపునకు ఎడ్లబండ్లు తరలివచ్చాయి. ఐదు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి.

మత్తడి పోచమ్మ జాతర

నారాయణఖేడ్, ఏప్రిల్ 9: నారాయణఖేడ్ జంట గ్రామమైన మంగల్‌పేటలో ఉగాది సందర్భంగా మంగళవారం మత్తడి పోచమ్మ జాతర ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఉదయం ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని సంప్రదాయబద్ధంగా భాజాభజంత్రీలతో ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. రాత్రి బోనాల ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ దారం శంకర్, ఉత్సవ కమిటీ సభ్యులు రాచప్పపటేల్, శంకర్‌పటేల్, దారం మహేష్, సత్యనారాయణ, వీరశెట్టి, ఉప్పరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపూర్‌లో ఉత్సవాలకు ఏర్పాట్లు

నర్సాపూర్, ఏప్రిల్ 9 : నర్సాపూర్ మండలం సీతారాంపూర్‌లోని ఎంతో పురాతనమైన విశిష్టత గల సీతారాముల ఆలయంలో మూడురోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన పూజారి హరిప్రసాద్‌శర్మ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 17న శ్రీరామనవమి సందర్భంగా స్వామి వారి కల్యాణం, 18న సాముహిక సత్యనారాయణ వ్రతాలు, చండీహోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలిరానుండంతో, ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.


కుస్తీపోటీలో తలపడుతున్న మల్లయోధులు

మార్డిలో అలరించిన కుస్తీ పోటీలు

కల్హేర్, ఏప్రిల్ 9 : మండల పరిదిలోని మార్డి గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా కుస్తీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కల్హేర్, సిర్గాపూర్, నిజాంపేట, నారాయణఖేడ్ మండలాలతో పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన మల్లయోధులు హోరాహోరీగా తలపడ్డారు. విజేతకు రూ.5 వేల నగదు బహుమతిని అందజేశారు.





హవేళిఘణపూర్ మండలం కూచన్‌పల్లిలో, చిన్నశంకరంపేట మండలం జంగరాయి నల్లపోచమ్మ ఆలయం వద్ద ఊరేగిస్తున్న ఎడ్లబండ్లు, టేక్మాల్ మండలం దుబ్బగట్టు జాతరలో గుమ్మటాలను ఊరేగిస్తున్న గ్రామస్థులు, ఖేడ్ జంట గ్రామం మంగల్‌పేటలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

విస్తృతంగా వాహనాల తనిఖీలు

సిద్దిపేట క్రైం, ఏప్రిల్ 9 : లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా సీఐలు, ఎస్‌ఐలు సిబ్బంది, కేంద్రబలగాలతో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బు వెంట తీసుకుని వెళ్లకూడదని సీపీ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ఎవరైనా అత్యవసరంగా డబ్బు తీసుకొని వెళితే సంబంధిత ఆధారాలు తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని తెలిపారు. వాహనాల తనిఖీ నిర్వహించేటప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాహనదారులు పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు. ఓటర్లను ప్రభావితం చేయకుండా డబ్బు, ఇతర గిఫ్ట్‌ల పంపిణీ, లిక్కర్ అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సీపీ పేర్కొన్నారు.


సిద్దిపేట జిల్లా రాజీవ్ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ముమ్మరంగా వాహనాల తనిఖీ

వెల్దుర్తి, ఏప్రిల్ 9 : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల రూల్స్ తప్పకుండా పాటించాలని ఫ్లయింగ్ స్క్వాడ్ కరుణాకర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తితో పాటు పలు గ్రామాల్లో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని, అక్రమ మద్యం తరలించవద్దని, రూ.50వేలకు మించి డబ్బు తీసుకెళ్లవద్దని, డబ్బుకు సంబంధించిన సరైన ఆధారాలు ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

కవులు, కళాకారులు ప్రతిపక్షపాత్ర పోషించాలి

- సామాజిక బాధ్యతతో మెలగాలి
- తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మల్లారెడ్డి


కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న కొండి మల్లారెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 9: సమాజంలో కవులు, కళాకారులు ప్రతిపక్ష పాత్ర పోషించాలని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని టీపీటీఎఫ్ భవన్‌లో సకల జనుల రచయితల సంఘం, టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి సకల జనుల రచయితల సంఘ అధ్యక్షుడు కటుకం రాజయ్య, టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ అధ్యక్షత వహించగా, 'నేటి సమాజంలో కవులపాత్ర' అనే అంశంపై కొండి మల్లారెడ్డి ప్రసంగించారు. సమకాలీన సమాజంలో జరుగుతున్న అంశాలను పరిశీలించి వాస్తవాల వైపున, ప్రజల వైపున కవి నిలబడాలన్నాడు. శ్రమజీవుల కష్టాల నుంచి కవి పుట్టుకొస్తారని, కవులకు సామాజిక బాధ్యత ఉంటుందని, తెలంగాణ ప్రాంతంలో ఎన్నో ప్రజా ఉద్యమాలు పుట్టుకొచ్చాయన్నారు. ఎంతో మంది ప్రజల కోసం సర్వస్వాన్ని త్యాగం చేశారని, వారి వారసత్వాన్ని కొనసాగించడమే నేటి కవుల కర్తవ్యంగా ఉండాలన్నారు. ప్రజా సమస్యలను ఇతివృత్తాలుగా తీసుకొని కవులు వివిధ సాహిత్య ప్రక్రియలలో రచనలు చేయాలన్నారు. 'విద్యార్థుల్లో నైతిక విలువలు, ఉపాధ్యాయుల పాత్ర' అనే అంశంపై ప్రకాశ్‌రావు మాట్లాడారు. నేటి రోజుల్లో విద్యార్థుల్లో క్రమశిక్షణా కొరవడిందని, నైతిక విలువలు లేకపోవడానికి ఉపాధ్యాయుడు ఒక్కడే కారణం కాదని, సమాజం, తల్లిదండ్రులు, టీవీ, సెల్‌ఫోన్, సినిమా, ఇంటర్‌నెట్ మొదలగు అంశాలు కారణాలౌతున్నాయన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వాలు, సమాజం కలిసికట్టుగా బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యా వ్యవస్థ బాగుపడితే సమాజం బాగుపడుతుందన్నారు. పాఠశాలల్లో నీతులు బోధిస్తుంటే సమాజంలో అన్యాయాలు, అకృత్యాలు, మాట తప్పడం, మోసాలు చేయడం, కుట్రలు పన్నడం, మహిళలపై దాడులను చూస్తుంటే విద్యార్థి సమాజాన్ని ఏవిధంగా అర్థం చేసుకుంటాడన్నారు. ప్రతీ వ్యక్తిలో మార్పు వచ్చి మన విద్యా వ్యవస్థను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అభివృద్ధి చెందిన నేటి సమాజంలో అశాస్త్రీయ భావజాలాలను నమ్మకాల పేరుతో ప్రజల్లోకి తీసుకు వెళుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పలువురు తమ కవితలను వినిపించారు. కళాకారులు సామాజిక గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జోన్ కో-కన్వీనర్ జి.విద్యాసాగర్, యం.సత్తయ్య పాల్గొన్నారు.

నిజాంపేట మండలంలో కేంద్ర బలగాల కవాతు

నిజాంపేట, ఏప్రిల్ 9 : లోకసభ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని నార్లాపూర్, నస్కల్ గ్రామాల్లో ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణ కల్పించడమే ధ్యేయమని అన్నారు. ప్రజల్లో నమ్మకం, ఆత్మవిశ్వాసం నింపడమే కవాతు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఓటర్లు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ జైపాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


నస్కల్ గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

పోలీసులపై దాడి చేసిన యువకులకు రిమాండ్

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 9 : పోలీసుల విధులకు ఆటంకం కలిగించి, వారిపై దాడి చేసిన ఇద్దరు యువకులను సిద్దిపేట రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్‌ఐ అపూర్వరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్నగుండవెల్లి గ్రామంలో ఆదివారం రాత్రి రెడ్డి సంఘం భవనంలో మద్యం సేవిస్తూ యువకులు గొడవ పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు బ్లూకోర్టు కానిస్టేబుళ్లు సందీప్, ఉదయభాస్కర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. గొడవ పడుతున్న యువకులను సముదాయించే ప్రయత్నం చేయగా మద్యం మత్తులో ఉన్న మద్దెల కర్ణాకర్, ఉట్ల మధు కానిస్టేబుళ్లపై దాడి చేశారు. దాంతో పోలీస్ కానిస్టేబుళ్లు మంగళవారం ఉదయం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఇద్దరు యువకులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.



సిద్దిపేట అర్బన్: సిద్దిపేటలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమానికి హాజరైన ప్రజలు



సిద్దిపేట టౌన్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పంచాంగ శ్రవణం



కొండపాక: మర్పడగ లో పంచాంగ పఠనం గావిస్తున్న చెప్పెల హరినాథ శర్మ





వర్గల్, నాచగిరి క్షేత్రంలో పంచాంగ శ్రవణం చేస్తున్న తీగుల్ల గోపాలకృష్ణ శర్మ, విద్యాధరి క్షేత్రంలో ప్రత్యేక అలంకారంలో అమ్మవారు

ఘనంగా ఉగాది వేడుకలు

తెలుగు నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఎడ్లబండ్లను అందంగా అలంకరించి వీధుల్లో ఊరేగించారు. ఆలయాలు భక్తుల ప్రత్యేక పూజలతో కిటకిటలాడాయి. ఆయా పట్టణాలు, గ్రామా ల్లోని ఆలయ ప్రాంగణాలు, చావిడిల్లో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పండితులు క్రోధినామ సంవత్సర ఫలితాలను వివరించగా, ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆలకించారు. రాశుల వారీగా జాతకాలను తెలుసుకోవడంలో ఆసక్తి కనబరిచారు. పలుచోట్ల ప్రజలకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

సిద్దిపేట అర్బన్/సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 9: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరాలయం, సంతోషిమాత మందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని ఆయా గ్రామాలలో ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా ఆయా ప్రధాన ఆలయాల్లో భక్తులు పంచాంగ శ్రవణాన్ని ఆసక్తిగా విన్నారు. అలాగే సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ క్యాంపు కార్యాలయంలో పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రియాజుద్దీన్, నాయకులు అత్తుఇమామ్, గంప మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

●**వర్గల్:** మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ప్రజలు ఉగాది సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో మంగళవారం సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆలయ వేద పండితులు తీగుల్ల గోపాలకృష్ణ పంచాంగ పఠనం చేస్తూ క్రోధినామ సంవత్సరంలో ప్రజల సుఖ సంతోషాలు, పాడిపంటలు, వ్యాపారాలు ఎలా ఉండబోతున్నాయో వివరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా వర్గల్ విద్యాధరి క్షేత్రంలో ఉగాది పర్వదినం సందర్భంగా విద్యా సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అలగే వర్గల్ కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఉగాది పచ్చడి భక్తులకు పంపిణీ చేశారు.



గజ్వేల్ మండలం బూర్గుపల్లి గ్రామంలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ పూజలు

● **కొండపాక:** ఉగాది సందర్భంగా మండలంలోని ఆలయాలు ప్రత్యేక పూజలతో సందడిగా మారాయి. సాయంత్రం వేళలో ఆలయ ప్రాంగణాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. మర్పడగ విజయ దుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రం లో ప్రత్యేక పూజలు జరిగాయి. క్షేత్ర నిర్వాహకులు డాక్టర్ చెప్పేల హరినాథ శర్మ పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. దుద్దెడ స్వయంభూ ఆలయం ఆవరణలో రఘురామశర్మ శ్రీనివాసశర్మ పంచాంగ పఠనం చేశారు. కొండపాక, సిరిసనగండ్ల ఆలయాల వద్ద పంచాంగ శ్రవణం నిర్వహించారు. దుద్దెడలో జరిగిన పంచాంగ శ్రవణంలో ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

● **గజ్వేల్:** గజ్వేల్ డివిజన్ వ్యాప్తంగా ఉగాది సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. బూర్గుపల్లిలోని హనుమాన్ ఆలయంలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించి, పంచాంగ శ్రావణంలో పాల్గొన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఉమామహేశ్వరాలయం, సంతోషిమాత ఆలయం, ప్రజ్ఞాపూర్‌లోని కోదండ రామాలయంలో వేదపండితులు పంచాంగ పఠనం గావించారు. గజ్వేల్‌లోని మహంకాళీ ఆలయం వద్ద ఎడ్లబండ్లతో ఊరేగింపు నిర్వహించారు.

● **నంగునూరు:** మండలంలోని వివిధ గ్రామాల్లో ఆలయాల వద్ద పంచాంగ శ్రవణం నిర్వహించారు. నంగునూరు, నర్మెట్ట, సిద్దన్నపేట, గట్ల మల్యాల తదితర గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల వద్ద గ్రామ పురోహితులచే పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



కుకునూరుపల్లి: పంచాంగ శ్రవణం

● **దుబ్బాక:** దుబ్బాకలోని అంజనేయ ఆలయం, ఆర్యవైశ్యభవనంతో పాటు పలు చోట్ల పంచాంగ శ్రవణం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక పురోహితుడు వేలేటి రామకృష్ణశర్మ పంచాంగ శ్రవణంలో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. దుబ్బాకలో రాజకీయ అనిశ్చిత స్థితి ఉంటుందని వివరించారు. ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డికి మూడునెలల తరువాత దుబ్బాక అభివృద్ధిని పట్టాలపైకి ఎక్కించేందుకు పుష్కలంగా ఉన్నాయన్నారు. దుబ్బాక పట్టణంలోని వివిధ ఆలయాల్లో వేలేటి జయరామశర్మ, చప్పి విశ్వనాథశర్మ పంచాంగ పఠనం గావించారు. కేదారేశ్వరాలయంలో పంచాంగ శ్రవణంతోపాటు పచ్చడి పంపిణీ చేశారు.

● **చేర్యాల:** పట్టణంలోని పురాతన వేణుగోపాల స్వామి ఆలయం, అయ్యప్పస్వామి ఆలయంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహించారు. చేర్యాలలో జరిగిన కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి, వైశ్యమహాసభ సిద్దిపేట జిల్లా కార్యదర్శి తడక లింగం, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని సాయిబాబా ఆలయంలో పురోహితుడు అనిల్ శర్మ పంచాంగ పఠనం చేశారు.

పలు మండలాల్లో ..

నారాయణరావుపేట/తొగుట/మిరుదొడ్డి/రాయపోల్/జగదేవ్‌పూర్/ బెజ్జంకి/మద్దూరు, ఏప్రిల్ 9: ఉగాది వేడుకలు ఆయా మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఇళ్లను, వ్యాపార సముదాయాలను పచ్చని మామిడి ఆకుల తోరణాలు, వేప కొమ్మలతో అందంగా అలకరించారు. నారాయణరావుపేట మండలంలోని ఆలయాల్లో పురోహితులు క్రోధినామ సంవత్సరంలో పాడిపంటలు, వ్యాపారాలు, ప్రజల స్థితిగతుల్లో చోటు చేసుకోబోయే మార్పులను పంచాంగ పఠనం ద్వారా వివరించారు. తొగుట మండలంలోని వివిధ గ్రామాల్లో ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో పంచాంగ శ్రవణం చేశారు. మిరుదొడ్డి మండలంలోని మోతే వెంకటేశ్వరాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించగా, భక్తులు భారీగా వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. రాయపోల్ మండలంలోని మండలంలోని అనాజీపూర్, రాయపోల్, తిమ్మకపల్లి, చిన్నమాసాన్‌పల్లి, అంకిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో వెంకటేశ్వరశర్మ పంచాంగం చదివి వినిపించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జగదేవ్‌పూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో ఫణీంద్రశర్మ పంచాంగ శ్రవణం చేశారు. తాజా మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాశ్‌రావు గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం ఉగాది పచ్చడి గ్రామస్తులకు పంపిణీ చేశారు. బెజ్జంకి మండల వ్యాప్తంగా ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు పంచాంగ శ్రవణం కార్యక్రమాలను నిర్వహించారు. పలుచోట్ల ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. మద్దూరు మండలం ధర్మారం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో మాజీ సర్పంచు ఊట్ల రవీందర్‌రెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించగా, అర్చకులు పానుగంటి తిరుపతయ్య పంచాంగశ్రవణం, శ్రీశైలం పంచాంగ శ్రవణం చేశారు. అదేవిధంగా చిన్నకోడూరు, కుకునూరుపల్లి మండలాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆయా ఆలయ ప్రాంగణాల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.



చిన్నకోడూరు మండలం సికింద్లాపూర్‌లో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్థులు



నారాయణరావుపేట: గుర్రాలగొందిలో పంచాంగ శ్రవణం



దుబ్బాక ఆర్యవైశ్యభవనంలో పంచాంగ పఠనం చేస్తున్న పురోహితుడు



చేర్యాల వేణుగోపాలస్వామి ఆలయంలో పంచాంగ పఠనం చేస్తున్న అర్చకుడు రామచంద్రమూర్తి



చేర్యాలలో ఉగాది వేడుకలు జరుపుకుంటున్న వాసవీనగర్‌కాలనీ మహిళలు



రాయపోల్ మండలం అనాజీపూర్‌లో పంచాంగ పఠనం చేస్తున్న పండితుడు



బెజ్జంకి: గాగిల్లాపూర్ ఆలయంలో పంచాంగశ్రవణం



జగదేవ్‌పూర్: తిగుల్ గ్రామంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్థులు



మద్దూరు మండలం ధర్మారం గ్రామంలో పంచాంగ శ్రవణం

కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

దౌల్తాబాద్, ఏప్రిల్ 9: దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడిగా సయ్యద్ రహీమొద్దీన్ ఇటీవలే ఎన్నికయ్యారు. మంగళవారం సయ్యద్ రహీమొద్దీన్, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంగళవారం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.



కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ రహీమొద్దీన్

ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో వేంకటేశ్వరస్వామి జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

- దుబ్బాక, ఏప్రిల్ 9



తాగునీటి కోసం తప్పని తిప్పలు

టేక్మాల్, ఏప్రిల్ 9: మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని సర్మన్‌కుంటతండా గ్రామపంచాయతీ పరిధిలోని బర్రెలకుంటతండా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నది. మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో తండావాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే వేసవి కావడంతో భూగర్భ జలాలు అడుగంటాయని, దీనికితోడు భగీరథ నీరు రాక ఇబ్బందులు పడుతున్నామని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమ గ్రామానికి మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



నీటి కోసం లైన్‌లో బిందెలు పెట్టిన గ్రామస్థులు

అటవీ ప్రాంతాలపై పర్యవేక్షణ కరువు

● నెల క్రితం చిరుతపులిని హతమార్చి, కాల్చేసిన వేటగాళ్లు
● ఆలస్యంగా వెలుగుచూడటంతో బయటపడిన డొల్లతనం

దౌల్తాబాద్, ఏప్రిల్ 9: అడవి పందుల కోసం ఏర్పాటు చేసిన వలలో చిక్కిన చిరుతను వేటగాళ్లు తగులబెట్టిన సంఘటన దౌల్తాబాద్, చేగుంట మండలాల మధ్యన గల రాంపూర్ ఫారెస్ట్ పరిధిలోని తూప్రాన్ సబ్ డివిజన్ అటవీ ప్రాంతంలో నెల రోజుల తర్వాత అలస్యంగా వెలుగులోకి రావడం మెదక్, సిద్దిపేట జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనలో దౌల్తాబాద్‌కు చెందిన వేటగాడు సాయిలును అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నాడని ఫారెస్ట్ రెంజ్ అఫీసర్ సందీప్ మంగళవారం తెలిపారు. దీంతో నిందితుడిని ఘటనా స్థలానికి తీసుకెళ్లి బూడిదను, అస్థికలను స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించినట్టు చెప్పారు. ఐదుగురు నిందితుల్లో నలుగురు పరారీలో ఉన్నారని పూర్తి వివరాలు రెండు రోజుల్లో వెల్లడిస్తామని అధికారి వెల్లడించారు. కాగా అటవీ ప్రాంతంలో చిరుతను చంపి నెల రోజులు గడిచేవరకూ కనీస సమాచారం కూడా అధికారులకు తెలియకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ నోట.. ఈ నోట ఎవరో చెబితే తప్ప అసలు అటవీప్రాంతాల్లో ఏం జరుగుతుందో తెలియకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. ఇదే కాకుండా రెండు నెలల కిందట చేగుంట మండలం రుక్మాపూర్, ఇబ్రహీంపూర్ అటవీ ప్రాంతంలో మూడు లేగదూడలను చిరుతపులి చంపివేసింది. 2 నెలల కిందట ఇబ్రహీంపూర్‌లో చిరుతపులి రోడ్డు దాటుతున్న వీడియోలను తీసి ఫారెస్ట్ అధికారులకు గ్రామల ప్రజలు సమాచారమిచ్చినా చిరుత కోసం అధికారులు బోనులు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరం. చిరుత చనిపోయిన సంఘటనకు సంబంధించి సమాచారం కోసం సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే అది నా పరిధి కాదంటూ దాటవేయడం గమనార్హం.

నేటి నుంచి పొద్దుతిరుగుడు కొనుగోలు

● మార్క్‌ఫెడ్ డీఎం క్రాంతి

సిద్దిపేట అగ్రికల్చర్, ఏప్రిల్ 9: నేటి నుంచి పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను తిరిగి ప్రారంభిస్తున్నామని మార్క్‌ఫెడ్ డీఎం క్రాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు రాష్ట్ర కోటా ద్వారా పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేసేందుకు అనుమతి వచ్చిందని ఆమె తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 15,287 క్వింటాళ్ల పొద్దుతిరుగుడు పంటను 1,315 మంది రైతుల నుంచి కొనుగోలు చేశామని తెలిపారు. పొద్దుతిరుగుడు రైతులందరూ తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధరను పొందాలని ఆమె పేర్కొన్నారు.

రెసిడెన్షియల్ విద్యార్థులకు సామగ్రి పంపిణీ



విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేస్తున్న యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా రీజనల్ హెడ్

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 9: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంపవర్ ఆర్‌సీఎస్సార్ యాక్టివిటీస్ రూరల్ పబ్లిసిటీలో భాగంగా సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి తెలంగాణ రెసిడెన్షియల్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు పరీక్షలు, ఆటల సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ హెడ్ వికాస్ డిప్యూటీ రీజినల్ హెడ్ రాఘవ సంజయ్ చీఫ్ మేనేజర్ ప్రదీప్ గోపి తదితరులు విద్యార్థులకు టీ షర్ట్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, షటిల్ బ్యాట్లు, చెస్ బోర్డులు, క్యారం బోర్డు, వాలీబాల్ తదితర సామగ్రిని అందజేశారు. సుమారు 600 మంది విద్యార్థులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున సహాయసహకారాలు అందిస్తున్నట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలు చేయదు



సమావేశంలో మాట్లాడుతున్న సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 9: కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మత రాజకీయాలు చేయదని, ప్రోత్సహించదని ఆ పార్టీ పట్టణ సిద్దిపేట అధ్యక్షుడు అత్తుఇమామ్ పేర్కొన్నారు. మంగళవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ రంజాన్ వేడుకలను ఈద్గా మైదానంలో నమాజ్ ఏర్పాట్లను ఎప్పటిలాగే నిర్వహించాలన్నారు. కాంగ్రెస్‌పార్టీకి తంజీమ్‌తో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. కొందరు తంజీమ్ నాయకులు కావాలని కాంగ్రెస్‌పార్టీపై తప్పుడు ప్రచారం చేసేందుకు యత్నిస్తున్నారని తెలిపారు. తంజీమ్ నాయకులు వర్గాలుగా విడిపోయి పెత్తనం కోసం కొట్లాడుకోవడం సిగ్గుచేటని ఆరోపించారు. గత 40 ఏళ్ల నుండి ఈద్గాలో నమాజ్ చదివిస్తున్న పెద్దలనే కొనసాగించాలని, ఏవైనా గొడవలుంటే పండుగ తర్వాత పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు గయాజుద్దీన్, రాశాద్ తదితరులు పాల్గొన్నారు.


సేవా కార్యక్రమాల్లో యువకులు భాగస్వామ్యం కావాలి



నిరుపేదలకు సరుకుల పంపిణీలో నర్సారెడ్డితో ఫౌండేషన్ సభ్యులు

గజ్వేల్, ఏప్రిల్ 9: సేవా కార్యక్రమాల్లో యువకులు భాగస్వామ్యం కావాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆల్ మదద్ ఉమ్మతి ఫౌండేషన్ కన్వీనర్లు సయ్యద్ మతీన్, అజహర్‌ల ఆధ్వర్యంలో 70మంది నిరుపేద ముస్లింలకు నెలకు సరిపడే కిరాణా సామగ్రి, బియ్యం, రూ.11వేల నగదును నర్సారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సంస్థ ద్వారా చేస్తున్న సేవలను ఆయన కొనియాడుతూ, యువత సేవా కార్యాక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వారితో పీసీసీ నాయకులు నాయిని యాదగిరి, నెంటూరు రంగారెడ్డి, సర్దార్‌ఖాన్ తదితరులున్నారు.

రఘునందన్‌రావు గెలుపు ఖాయం



అలీనగర్ ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ జిల్లా నాయకుడు రమేశ్‌యాదవ్

ములుగు, ఏప్రిల్ 9: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానంలో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు గెలుపు ఖాయమని ఆ పార్టీ జిల్లా నాయకుడు పల్లె రమేశ్‌యాదవ్ దీమా వ్యక్తం చేశారు. గ్రామంలో బీజేపీ నాయకులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటమి భయంతోనే రాత్రి వేళలో అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి ఓటమి తప్పదని మండిపడ్డారు. జిల్లాలో ఆయన చేసిన పాపాలే ఆయన ఓటమికి కారణమన్నారు. ఆయన వెంట బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.